


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
ఏప్రిల్ 12, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## రూ. 60వేల కోట్ల దోపిడీకి సిఎం స్కెచ్

కంచ గచ్చిబౌలి భూముల వెనుక రూ.10వేల కోట్ల

భారీ కుంభకోణం బిజెపి ఎంపి మద్దతుతో సిఎం

రేవంత్‌రెడ్డి కుట్ర ఆ ఎంపికి అనుచిత లబ్ధి

చేకూర్చుతున్నారు ఆ బిజెపి నేత ఎవరో త్వరలో

చెబుతా ఈ కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ రేవంత్‌రెడ్డి

హెచ్‌ఎండిఎ భూములపై కన్నేసిన సిఎం రేవంత్ : కెటిఆర్

## ఫ్యూచర్ సిటీ మెట్రోకు డీపీఆర్



వెంటనే సిద్ధం చేయాలని సీఎం ఆదేశం

అనుమతులను వేగవంతం చేయాలని సూచన

వందేళ్ల అవసరాలకు అనుగుణంగా డ్రైపోర్టు

రహదారులకు భూ సేకరణపై దృష్టి పెట్టండి

ఆర్‌ఆర్‌ఆర్, రహదారులు, మెట్రోపై సమీక్షలో రేవంత్

హైదరాబాద్: మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్ (ఆర్‌ఆర్‌ఆర్), జాతీయ రహదారులకు భూ సేకరణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం సీఎం సమీక్ష నిర్వహించారు. హెచ్‌ఎండీఏతో పాటు ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌ఎస్డీఏ)ని మెట్రో విస్తరణలో భాగస్వాములను చేయాలని సూచించారు. దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు సీఎంకు అధికారులు వివరించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు (36.8 కి.మీ.), రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ.)ల విస్తరణకు రూ.24269 కోట్ల అంచనాలతో చేపట్టే పనులకు కేంద్రంనుంచి వేగంగా అనుమతులు వచ్చేలా చూడాలని సీఎం పేర్కొన్నారు. వందేళ్ల వరకు అవసరాలను తీర్చేలా డ్రైపోర్టును నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రీజినల్ రింగురోడ్డు సమీపంలో అందుకు అనువైన ప్రాంతాన్ని గుర్తించాలని సూచించారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగానికి భూ సేకరణ పూర్తి చేయాలని, దక్షిణ భాగానికి సంబంధించి డీపీఆర్‌ను త్వరగా సమర్పించాలని ఆదేశించారు. హైదరాబాద్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి డీపీఆర్ రూపొందించాలని కేంద్ర హోంశాఖ ఆదేశించిన నేపథ్యంలో ఆ పనులపై దృష్టిసారించాలని సీఎం సూచించారు. హైదరాబాద్‌ను ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌తో అనుసంధానించేలా జాతీయ రహదారిని ప్రతిపాదించాలని ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. జాతీయ రహదారుల నిర్మాణానికి భూ సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులపై సీఎం ఆరా తీశారు. పలుచోట్ల పంటలు ఉన్నాయని,

(మిగతా 2వ పేజీలో)

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేర మెట్రోరైలు ప్రాజెక్టును విస్తరించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దాదాపు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతోందని, నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్‌ఖాన్‌పేట వరకు పొడిగించాలని సూచించారు. అందు కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని కోరారు.

## ఎపిని అడ్డుకోండి



గోదావరి బనకచర్ల లింక్ ప్రాజెక్టు చేపట్టకుండా నిలువరించాలి

గోదావరి రివర్‌బోర్డు, పోలవరం ప్రాజెక్టు అథారిటీకి తెలంగాణ ఇఎన్‌సి లేఖ

ఎపి పునర్విభజన చట్టానికి ఇది పూర్తి విరుద్ధం

తెలంగాణ అభ్యంతరాలను బేఖాతరు చేస్తున్న ఎపి

## ప్రజల సంక్షేమానికి అంకితమైన ఇందిరమ్మ ప్రభుత్వం



ప్రగతి భవన్‌ను జ్యోతిరావు పూలే భవనంగా మార్చాం

అంబేడ్కర్ జయంతి రోజు భూభారతి ప్రజలకు అంకితం

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## లోకాయుక్తగా జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి

**ఉపలోకాయుక్తగా జస్టిస్ బిఎస్**

**జగ్జీవన్‌కుమార్ మానవహక్కుల కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ షమీమ్ అక్తర్ సభ్యులుగా శివాడి ప్రవీణ్**

**బి. కిషోర్ నియామక ఉత్తర్వులు జారీ జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి, జస్టిస్ షమీమ్ అక్తర్‌లది ఉమ్మడి నల్లగొండ జిల్లా**

హైదరాబాద్ : ఎంతో కాలంగా ఖాళీగా ఉన్న తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్మన్, లోకాయుక్త, ఉప లోకాయుక్త పోస్టు లను ప్రభుత్వం భర్తీ చేసింది. తెలంగాణ లోకాయుక్తగా హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ ఎ. రాజశేఖర్ రెడ్డి, ఉప లోకాయుక్తగా జస్టిస్ బిఎస్ జగ్జీవన్ కుమార్, రాష్ట్ర మావన హక్కుల కమిషన్ చైర్‌పర్సన్‌గా జస్టిస్ షమీమ్ అక్తర్, మానవ హక్కుల కమిషన్ సభ్యులుగా శివాడి ప్రవీణ్, బి.కిషోర్‌ను నియమించింది. జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి లోకాయుక్తగా ఐదేళ్ల పాటు కొనసాగనున్నారు.మానవ హక్కులచైర్‌పర్సన్‌గా జస్టిస్ షమీమ్ అక్తర్

(మిగతా 2వ పేజీలో)

## ఆ రూ. 5,200 కోట్లు కేటీఆర్ పద్దు

హెచ్‌సీయూ భూముల్ని కాజేయజూసిన బిల్లీరావుతో ఒప్పందంలో ఆయనకు ముట్టాల్సిన కమీషన్ అది

టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపణ

కానీ కేటీఆర్ దురదృష్టం కొద్దీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్య



హైదరాబాద్: హెచ్‌సీయూకి చెందిన భూముల విలువ రూ. 5,200 కోట్లని మాజీ మంత్రి కేటీఆర్ చెబుతున్నారని.. కానీ అది భూముల విలువ కాదని.. కేటీఆర్ ముడుపుల పద్దు అని టీపీసీసీ చీఫ్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. ఐఎంజీ భారత్ సంస్థ ముసుగులో హెచ్‌సీయూ భూముల్ని కాజేయజూసిన బిల్లీరావుతో కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం విలువ రూ. 5,200 కోట్లని దుయ్యబట్టారు. శుక్రవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, ఆమేర్‌అలీ ఖాన్, ఎమ్మెల్యే శ్రీగణేశ్,


(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణ తెచ్చుకుందే ఉద్యోగాల కోసం

వరంగల్‌లో మెగా జాబ్ మేళా ప్రారంభించిన మంత్రులు

త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్: మంత్రి సీతక్క



## బిఆర్‌ఎస్ సభకు అనుమతిపై 17లోగా తేల్చండి

:: ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు

## తమిళనాట మళ్లీ ఎన్నికల పొత్తులు

రానున్న ఎన్నికల్లో అన్నాడిఎంకె-బిజెపిల ఉమ్మడి పోరు

కేంద్ర మంత్రి అమిత్ షా



# సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

## మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 11 : బడుగు బలహీన వర్గాల దీన జన బాంధవుడు, సమ సమాజ నిర్మాణ కృషివలుడు, భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ముఖ్య అతిథిగా చెరుపల్లి సీతారాములు విచ్చేసి మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే కాలంలో తరతరాల అంధకారం, వరుణ విభజన ఆనాటి సమాజంలోని ప్రజలను బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణాలు విభజించేవారు. శూద్రవర్ణాల వారికి చదువుకోనిచే వారు కాదు ఈ నేపథ్యంలో శూద్రుల, అతిశూద్రుల విముక్తికి విద్యనే ఆయుధమని జ్యోతిరావు పూలే గుర్తించి, కుల వ్యవస్థ అమాయకత్వం పేదరిక నిర్మూలన, సమానత్వ సాధనకు విద్య వ్యాప్తి ద్వారా ఎంతగానో కృషి చేశారని అన్నారు. 170 సంవత్సరాల క్రితమే పూలే దంపతులు విద్య హక్కు గురించి ప్రచారం చేశారని అన్నారు. జ్యోతిరావు పూలే దళిత ఉద్ధరణ దళిత బాలికల, మహిళల విద్య, మహిళా విముక్తి సామాజిక విప్లవం, పూలే దంపతుల ప్రత్యేకత లు దళితుల కోసం పూలే దంపతులు సర్వస్వం త్యాగం చేశారు. మహాత్మాగా నామకరణం చేసుకొని మహాత్మ జ్యోతిరావు పూలే గా అవతరించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు భావనలపల్లి స్వామి, సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి వర్గ సభ్యులు బత్తుల దాసు, బొడ్డు రాజు, సప్పిడి శ్రీనివాసరెడ్డి, తిగుళ్ల శ్రీను, బత్తుల రమేష్, యాదయ్య, బాబు, బోయ యాదయ్య, కలకుంట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 11 : చౌటుప్పల్ మున్సిపాలిటీ గాంధీ పార్క్ లో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో సామాజిక విప్లవకారుడు, అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన వీరుడు, అణగారిన వర్గాల, మహిళల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన ధీరుడు, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. పలువురు మాట్లాడుతూ, భారతదేశ బడుగులకు చదువులు నేర్పిన తొలి మహాత్ముడు బహుజన జీవుల జీవనదీపం, కుల వివక్షతకు వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాడి అండగా నిలిచిన పోరాట యోధుడు, విద్య ద్వారానే సమాజ అభివృద్ధి అని నమ్మి ఆ దిశగా కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, సామాజిక తత్వవేత్త శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిద్దామని అన్నారు. ఆయన విగ్రహానికి దాతలుగా మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య, కుక్కల నరసింహ, బీసీ సంక్షేమ సంఘంజిల్లా కార్యదర్శి మునుకుంట్ల సత్యనారాయణ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బొంగు జంగయ్య గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి మునుకుంట్ల సత్యనారాయణ, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఆదిమూల శంకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సిలివేరు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ సూర్యతేజ, బీసీ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు బండిగారి వెంకట్, బీసీ యువజన సంఘం చౌటుప్పల్ మండల అధ్యక్షులు ముప్పిడి కృష్ణ చైతన్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల నరసింహ, తెలంగాణ ఉద్యమకారులు లింగస్వామి, విశ్వకర్మ స్వర్ణకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్, పశువుల యాదయ్య, గంగాపురం శీను, శ్యామ్, బీసీ యువజన సంఘం నారాయణపూర్ మండలంఉపాధ్యక్షులు నవీన్, తోనేశ్వర్, శైలేందర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.





## బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసిన బాల్యం వెంకట చలపతి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 11 : చౌటుప్పల బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం బార్ అసోసియేషన్ సమావేశం హాలు నందు నిర్వహించబడినది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అధ్యక్షుడు బాల్యం వెంకట చలపతి, ఉపాధ్యక్షులు రాపోలు వేణు, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి అల్లి స్వాతి, కోశాధికారి జెల్లా రమేష్, గ్రంథాలయ కార్యదర్శి జక్కర్తి శేఖర్, పాటలు సాంస్కృతిక కార్యదర్శి దేశ బోయిన శ్రీశైలం, మహిళా ప్రతినిధి నగరికంటి జ్యోతి, కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఖయ్యూం పాషా, పిల్లలమర్రి కిరణ్, 2024-25 సంవత్సరపు కార్యవర్గమునకు ఘనంగా వీడ్కోలు ఇవ్వడం జరిగింది. నూతన కార్యవర్గమును ఘనంగా స్వాగతిస్తూ సన్మానించనైనది. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు కానుగుల వెంకటయ్య, చెన్నూరు రాధా కిషన్ రావు, మాజీ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్టు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సామిడి రాఘవరెడ్డి,ఏజీపీ మక్తాల నరసింహ,మాజీ ఉపాధ్యక్షుడు తాడూరు పరమేష్,తడక మోహన్,ఎం సత్తిరెడ్డి, ఎస్ ఆర్ బిక్షపతి, పాల పరమేష్,బడుగు శ్రీకాంత్, రెక్కల సత్తిరెడ్డి, జంగయ్య,శంకర్, భరత్ చంద్ర,శ్రీశైలం, రామన్నపేట బార్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## సన్నబియ్యం లబ్ధిదారులతో సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎసి శ్రీనివాస్, సబ్ కలెక్టర్ అమిత్

మిర్యాలగూడ , ఏప్రిల్ 11:- (వార్త మిర్రర్) : మిర్యాలగూడ పట్టణంలోని సుందర్ నగర్ కి చెందిన సన్నబియ్యం లబ్ధిదారులు ఆటో నాగయ్య ఇంట్లో, శాంతి నగర్ కి చెందిన శ్రీలత ఇంట్లో సన్నబియ్యంతో ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సబ్ కలెక్టర్ ఏం.నారాయణ అమిత్, డీఎస్పీ కె.రాజశేఖర్రాజు, తహసీల్దార్ ఎన్.హరిబాబు, మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గుంజ శ్రీనివాస్, పొదిల వెంకన్న, కాంగ్రెస్ నాయకులుబిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధి దారులు మాట్లాడుతూ నాలుగు కుటుంబ సభ్యులకు 24 కిలోలు సన్నబియ్యం అందజేసారు. గతంలో దొడ్డు బియ్యం తినలేక బయట సన్నబియ్యం కొనుగోలు చేసి బియ్యంలో కలుపుకొని తినే వారం కానీ ఇప్పుడు నెలకు 1500 రూపాలు మాకు మిగులుతున్నాయన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## సామాజిక అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసిన మహాత్ములు మహాత్మ జ్యోతిబాపూలే: బోరెల్లి సురేష్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 11.... మనువాదం రాజ్యమేలుతున్న సమయంలో సబ్బండ వర్గాల విద్య కోసం, సామాజిక అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసి బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి మహాత్మా జ్యోతిబాపూలే అన్నారు.. మహాత్మ జ్యోతిబాపూలే ఆశయ సాధన కోసం తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలు పనిచేయాలని బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బోరెల్లి సురేష్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో పూలే ఉద్యమం ఒక మహోన్నతమైన ఉద్యమం అని, భారతదేశంలో జరిగిన అన్ని అస్తిత్వ ఉద్యమాలకు పూలే చేపట్టిన ఉద్యమం గొప్ప స్ఫూర్తిదాయకమైన ఉద్యమం అని బడుగు బలహీన వర్గాలకు మొట్టమొదటిసారిగా విద్యను అందించిన మహానుభావులు పూలే అని అన్నారు. మనువాదాన్ని మట్టి పెట్టి ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటీ మరియు అగ్రవర్ణంలోని పేదలకు విద్యనందించిన గొప్ప దార్శనికులు పూలే దంపతులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి రహీం, బీసీ శక్తి రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి వెంకట్, బిఎస్ఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ చెవుల కిషన్, బిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్నంశెట్టి ప్రసాద్, శేఖర్, మధు, రమేష్ సైదులు తదితరులు పాల్గొన్నారు.





## ఎల్బీనగర్ డిసి, ఏఎంసీలను సత్కరించిన జిహెచ్ఎంసి కమిషనర్

**ఎల్బీనగర్, వార్త మిర్రర్ : జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్ లోని ఎల్బీనగర్ సర్కిల్ నెంబర్ - 4 ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ ఆర్థిక సంవత్సరము 2024 - 25 టార్గెట్ ని మించి 104% ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ చేసినందుకు గాను జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి కొమరం భీమ్ భవన్ లో ఎల్బీనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ ను, ఇంచార్జ్ ఏఎంసి సకినా ఫాతిమా ను ఘనంగా సత్కరించారు.**



## బలహీన వర్గాల దీన జన బాంధవుడు జ్యోతిరావు పూలే

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 11 : బడుగు బలహీన వర్గాల దీన జన బాంధవుడు, సమ సమాజ నిర్మాణ కృషివలుడు, భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువ సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ అంబేద్కర్ భవనంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ముఖ్య అతిథిగా బోదుల నరసింహ విచ్చేసి మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే కాలంలో తరతరాల అంధకారం, వరుణ విభజన ఆనాటి సమాజంలోని ప్రజలను బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణాలు విభజించేవారు. శూద్రవర్ణాల వారికి చదువుకోనిచే వారు కాదు ఈ నేపథ్యంలో శూద్రుల, అతిశూద్రుల విముక్తికి విద్యనే ఆయుధమని జ్యోతిరావు పూలే గుర్తించి, కుల వ్యవస్థ అమాయకత్వం పేదరిక నిర్మూలన, సమానత్వ సాధనకు విద్య వ్యాప్తి ద్వారా ఎంతగానో కృషి చేశారని అన్నారు. 170 సంవత్సరాల క్రితమే పూలే దంపతులు విద్య హక్కు గురించి ప్రచారం చేశారని అన్నారు. జ్యోతిరావు పూలే దళిత ఉద్ధరణ దళిత బాలికల, మహిళల విద్య, మహిళా విముక్తి సామాజిక విప్లవం, పూలే దంపతుల ప్రత్యేకత లు దళితుల కోసం పూలే దంపతులు సర్వస్వం త్యాగం చేశారు. మహాత్మాగా నామకరణం చేసుకొని మహాత్మ జ్యోతిరావు పూలే గా అవతరించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోదుల లింగస్వామి, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల శేఖర్, అంబేద్కర్ సంఘం నాయకులు ఆరుట్ల యాదయ్య,ఊదరి యాదయ్య,ఆరుట్ల యాదయ్య,బోదుల రామచంద్రం, బోదుల స్వామి,ఆరుట్ల లింగస్వామి, ఆరుట్ల విగ్నేష్,తదితరులు పాల్గొన్నారు.



## పార్ట్ టైం అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం చలో సెక్రటేరియట్ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 11 ....తెలంగాణలోని 12 యూనివర్సిటీలో పనిచేస్తున్న పార్ట్ టైమ్ అధ్యాపకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17వ తేదీన చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నట్టు ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ ప్రకటించింది. ఈ మేరకు అసోసియేషన్ నాయకులు డాక్టర్ సోమేశ్వర్, డాక్టర్ జానకి రెడ్డి డాక్టర్ వరలక్ష్మి ఇతర నాయకులు సంయుక్త పత్రిక సమావేశాన్ని సాయంత్రం ఆర్ట్స్ కాలేజ్ ముందు నిర్వహించారు. ప్రధాన డిమాండ్స్... దశాబ్దాలుగా యూనివర్సిటీలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,నియామకాల్లో పార్ట్ టైం టీచర్లకి ఎక్స్పీరియన్స్ కి వెయిటేజ్ కల్పించాలని,నియమకాల్లో పార్ట్ టైం టీచర్లకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి వారు డిమాండ్ చేశారు

# సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రగతి భవన్ ముందు అర్థనగ్న ప్రదర్శన

### రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది - సుర్వి యాదయ్య గౌడ్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి ప్రజా భవన్ లో మహాత్మ జ్యోతిరావు పూలే కు సర్పంచ్ ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆద్వర్యం లో నివాళులు అర్పించారు అనంతరం ప్రణాళిక సంఘం ఛైర్మెన్ జి చిన్నారెడ్డి కి మరియు ఐఏఎస్ దివ్య మేడం గారలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి అని వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రజాభవన్ ముందు అర్థనగ్న నిరసన తెలియజేయాగా పోలీసులు అరెస్టు చేసి హైదరాబాద్ బొల్లారం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అధ్యక్షుడు యాదయ్య గౌడ్ పై పోలీసులు దాడి చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రం లొ రాక్షస పాలన కొనసాగుతుంది శాంతియుత మార్గంలో నిరసన కార్యక్రమాలు చేస్తుంటే ఎప్పటికప్పుడు అరెస్టులు చేయడం తగదు అన్నాను ఇప్పటికీ చాలామంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు ఇప్పటివరకు చనిపోయిన సర్పంచ్ల ప్రతి కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా 50 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి ఇప్పటివరకు జరిగిన ఆత్మహత్యలకు ప్రభుత్వ హత్యలు గానే భావిస్తున్నాం అని అన్నారు. రాష్ట్రంలో సర్పంచులు ఎవరు కూడా ఆత్మహత్యలు చేసుకోవద్దని పోరాడి వెనక్కి రావాల్సిన పెండింగ్ బిల్లులు వచ్చేవరకు అనునిత్యం సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పోరాట కార్యక్రమాలు ఉంటాయని అన్నారు ఇప్పటికైనా సర్పంచ్లను శత్రువులుగా చూడకుండా కక్ష



సాధింపు చర్యలు మానుకొని మాకు రావలసిన బకాయినిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరినారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, కేశ బోయిన మల్లయ్య, రాష్ట్ర జేఏసీ నాయకులు బొడ్డు నర్సింలు ,రవీందర్ మంగ నర్సింలు, దుర్గం నరేష్ యాదవ్ , పాల్గొన్నారు.

# తిరుపతిలో శ్రీ సగర భగీరథ భవన్ శంకుస్థాపన కు హాజరైన తెలంగాణ సగర సంఘం

### సగర భగీరథ భవన్నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తాం- ఉప్పరి శేఖర్ సగర

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్(శ్రీశైల గౌరీ శంకర సగర (ఉప్పర) అన్నదాన సత్ర సంఘం ఆధ్వర్యంలో తిరుపతిలో శ్రీ సగర భగీరథ భవన్ నిర్మాణ పనులకు నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమానికి తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు హాజరయ్యారు. శ్రీశైల అన్నదాన సత్ర అధ్యక్షులు పడమటి కృష్ణయ్య సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సాగర్, రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర హాజరై పూజలు నిర్వహించారు. భూమి పూజ అనంతరం నిర్వహించిన సమావేశంలో తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలలో అన్నదాన సత్రాలు నిర్మించుకోవడంలో సగరులుగా ముందు ఉండడం గర్వకారణం అని అన్నారు. విశ్వవ్యాప్తంగా ప్రాచుర్యం ఉన్న తిరుపతి పుణ్యక్షేత్రంలో సగర జాతికి అంకితం చేస్తూ చేపట్టిన శ్రీ సగర భగీరథ భవన్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయడం కోసం రాష్ట్ర సగర సంఘం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో కమిటీ గౌరవాధ్యక్షులు ఈ.ఎన్. శ్రీనివాసులు సగర, ప్రధాన కార్యదర్శి కె.పి రాములు సగర, కోశాధికారి నంగలం ప్రసాద్ రావు సగర, డి.ఎస్.పి నరసింఘప్ప సగర, రిటైర్డ్ డి.ఎస్.పి వెంకటయ్య సగర, డాక్టర్ గిడ్డయ్య సగర, ప్రొఫెసర్ శ్రీమతి పార్వతీదేవి సగర, వెంకటరమణ సగర, గిన్నె వెంకటేశ్వర్లు సగర, సురేష్ బాబు సగర, సాగర్, ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వందలాదిమంది సగరులు కార్యక్రమంలో హాజరయ్యారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేసిన సంఘసంస్కర్త-మహాత్మ జ్యోతిబాపూలే

### తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధిసంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా తిరుపతి శ్రీ సగర భగీరథ భవన్ శంకుస్థాపన కార్యక్రమం అనంతరం పూలే చిత్రపటానికి సగర పెద్దలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఓ బి సి విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఉప్పర నాగేశ్వరరావు సగర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ సమాజంలో నెలకొని ఉన్న అన్ని రుగ్మతలను అక్షర జ్ఞానంతోనే తొలగించవచ్చని భావించి తాను ఉపాధ్యాయునిగా మారి స్వయాన తన సతీమణి సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పి భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిని చేసి సమాజానికి మంచి సందేశం ఇచ్చిన మహానుభావుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అభివర్ణించారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం తన జీవితాన్ని గడిపిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల గౌరీ శంకర సగర అన్నదాన సత్ర అధ్యక్షులు పడమటి కృష్ణయ్య సగర , రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శ గౌరక్క సత్యం సాగర్, రాష్ట్ర కోశాధికారి



వడ్లకొండ కుమారస్వామి సగర , కమిటీ గౌరవాధ్యక్షులు ఈ.ఎన్. శ్రీనివాసులు సగర గారు, ప్రధాన కార్యదర్శి కె.పి రాములు సగర, కోశాధికారి నంగలం ప్రసాద్ రావు సగర, డి.ఎస్.పి నరసింఘప్ప సగర, రిటైర్డ్ డి.ఎస్.పి వెంకటయ్య సగర,డాక్టర్ గిడ్డయ్య సగర, ప్రొఫెసర్ శ్రీమతి పార్వతీదేవి సగర, తదితర సగర నాయకులు పాల్గొన్నారు

# గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి నాయకురాలు డా. బోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 11

జగిత్యాల నియోజకవర్గం రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు "గావ్ చలో బస్తీ చలో" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణి. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో స్థానిక నాయకులు కార్యకర్తలు కలిసి గ్రామంలో రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు గ్రామంలోని పార్టీ జెండా ఆవిష్కరించి గ్రామంలోని సీనియర్ నాయకులను మరియు కుల సంఘాల నాయకులను కలిసి సీనియర్ నాయకులను మరియు ఎమర్జెన్సీ టైం, కర సేవాలో పాల్గొన్న నాయకులను సన్మానించడం జరిగింది. గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. అనంతరం గ్రామంలోని స్థానిక నాయకులతో కలిసి రచ్చబండ కార్యక్రమం నిర్వహించి గ్రామంలో పలు సమస్యల గురించి తెలుసుకొని గ్రామ ప్రజలతో చర్చించి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించడం జరిగింది. గ్రామంలో స్వచ్ఛత అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మంచినీటి సరస్సు వద్ద స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, మండల ప్రధాన కార్యదర్శి తీపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ ముత్యంరెడ్డి, ఉపాధ్యక్షులు కోల శంకర్, సాయి, రాజు, నరేందర్, రాజు, వట్టిమల శీను, బంటి, కంటే భూమేష్, ఎనుగంటి నాగరాజు, ఇద్దం గంగారెడ్డి, ఆర్మూరు నరేందర్ మరియు గ్రామ నాయకులు, మండల పదాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చివరిదశలో వరికి తెగుళ్లు రైతన్న గుండెలో గుబులు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 11

యాసంగిలో పంటలు సాగు చేసిన అన్నదాతకు వాతావరణ పరిస్థితులు కలసిరావడం లేదు. మెట్ట ప్రాంతాల్లో సాగునీరందక ఎండిపోగా, కాలువలు ఉన్న చోట అన్నదాత ఆశలపై తెగుళ్లు దాడి చేస్తున్నాయి. ఫలితంగా పెట్టుబడుల భారం తడిసి మోపెడవుతుండగా దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రస్తుతం అగ్గితెగులు, మెడవిరుపు, సుడిదోమ ఉద్ధృతితో ఎకరాకు 28 క్వింటాళ్ల దిగుబడి వచ్చే పరిస్థితి లేకుండా పోతుంది. జగిత్యాల జిల్లా లో మొక్కజొన్న, వరి వందల ఎకరాలు సాగు చేశారు. వరికి ఎకరాకు రూ.25 వేలు పెట్టుబడులు వెచ్చించారు. పంట సాగు మొదలుకుని మొగిపురుగు, ఆకు ఎండు తెగులు, కంకి నల్లిపురుగు సోకి పంట ఎదుగుదల లేకుండా చేశాయి. ఇప్పటికే 20 శాతం పంటను నష్టం చేశాయి. ఇది చాలదన్నట్లుగా ప్రకృతి కన్నెర్ర చేయడంతో ఇటీవల కురిసిన అకాల వర్షంతో జిల్లాలో వందలాది ఎకరాల్లో వరిపంటకు నష్టం వాటిల్లింది. యాసంగిలో ఎకరాకు 30 నుంచి 38 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా తెగుళ్ల ఉధృతితో 28 క్వింటాళ్లకు మించి వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగైతే పెట్టుబడులు పోనూ రెక్కల కష్టం కూడా వృథాగా పోతుందని ఆవేదన చెందుతున్నారు. దాదాపు అన్ని గ్రామాల్లో వరికి అగ్గితెగులు సోకి మెడవిరుపుతో గొలకలు మాడిపోతున్నాయి. ఇంకా కోతకు రాని వరిపంటలో తెగుళ్లతో ఇప్పటికే నష్టం జరగ్గా పరిస్థితి ఇంకా తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు అంచనా వేస్తున్నారు.విచ్చలవిడిగా మందుల వినియోగం వాస్తవానికి పంటల సాగుకు ముందు దుక్కి దున్ని ఆరబెట్టాలి. ఒకే రకమైన పంట కాకుండా పంట మార్పిడి చేపట్టాలి. కొన్ని కంపెనీలు విత్తనశుద్ధి చేయకుండా ప్యాకింగ్ చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. రైతులే నేరుగా విత్తనాన్ని శుద్ధికరణ చేసుకుని పంట వేయాలి. తెగుళ్ల బారిన పడకుండా నాణ్యమైన విత్తనాల తయారీకి పరిశోధనా కేంద్రాల్లో శాస్త్రవేత్తలు చర్యలు చేపట్టాలి. ౖ తెగుళ్ల బారిన పడ్డ పంటను ఎలాగైనా కాపాడుకోవాలనే రైతుల అవసరాన్ని



కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. తెగుళ్ల నివారణకు వారి దుకాణంలో ఉన్న మందులను అంటగడుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.నాలుగుసార్లు మందుల పిచికారీమూడున్నరెకరాల్లో వరి పంట వేస్తే తెగుళ్ల ధాటికి పంటంతా దెబ్బతింది. మొగిపురుగు నివారణకు మూడు సార్లు మందు పిచికారీ చేయగా, ఇప్పుడేమో సుడిదోమతో నష్టం వాటిల్లుతుంది. అగ్గితెగులు, మెడవిరుపుతో పంటకు నష్టం వాటిల్లుతుంది. మందులు పిచికారీకి రూ.24 వేలు ఖర్చు చేశా.అత్తినేని గంగారాజం రైతు





### చౌటుప్పల్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ బార్ అసోసియేషన్ సమావేశ హాల్లో 2024-25 పాత కార్యవర్గానికి వీడ్కోలు పలికారు. 2025 - 26 నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులుగా బాల్యం వెంకటాచలపతి, ఉపాధ్యక్షులుగా రాపోలు వేణు ,ప్రధాన కార్యదర్శిగా పడమటి మహిపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా అల్లి స్వాతి, కోశాధికారి జల్లా రమేష్, గ్రంథాలయ కార్యదర్శి జక్కర్తి శేఖర్, ఆటలు మరియు సంస్కృతిక కార్యదర్శి దేశబోయిని శ్రీశైలం, మహిళా ప్రతినిధి కంటి జ్యోతి, కార్యవర్గ సభ్యులు పాషా, పిల్లలమర్రి కిరణ్ ప్రమాణస్వీకారం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి వెంకటయ్య, చెన్నూరు రాధా కిషన్ రావు, మాజీ అధ్యక్షులు ఉడుత శ్రీనివాస్ గౌడ్, ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్టు సామిడి రాఘవరెడ్డి, ఏజిపి ముక్తాల నరసింహ, మాజీ ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, తడక మోహన్, సత్తిరెడ్డి ,బిక్షపతి పాల పరమేష్, బడుగు శ్రీకాంత్, రెక్కల సత్తిరెడ్డి, జంగయ్య శంకర్ ,భారత్ చంద్ర, శ్రీశైలం రామన్నపేట బార్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నిరసన.

కోరుట్ల వార్త మిర్రర్ ఏప్రిల్ 11.బి ఆర్ ఎస్ పార్టీ కల్వకుంట్ల కవిత జనసేన పార్టీ అధ్యక్షులు ఏ.పి.ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర అధినాయకత్వం వారి ఆదేశాలతో కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ప్రెస్ మీట్లో కవిత తన యొక్క అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనిచో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటది అని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ పది సంవత్సరాలు తన యొక్క రాజకీయ ప్రస్థానాన్ని ప్రజాక్షేత్రంలో గడిపి ఎన్నో ఒడిదుడుకులు ధైర్యంగా ఎదుర్కొని మరెన్నో అవమానాలను భరిస్తూ సొంత పార్టీని 100% స్ట్రైక్ రేట్ తో గెలిపించుకున్న గొప్ప ధీశాలి అని తన లాగా కుటుంబ పాలనలో రాజకీయ పబ్బం గడిపిన వ్యక్తి కాదు అని తెలియజేశారు. సీరియస్ పొలిటీషియన్ అంటే కవిత తన యొక్క రాజకీయ జీవితములో చేసిన అన్యాయాలు అక్రమాలు లిక్కర్ స్కాంలు కాదని తన జైలు జీవితాన్ని మర్చిపోవధన్ని హితవు తెలిపారు. నిజానికి పవన్ కళ్యాణ్ సీరియస్ పొలిటీషియన్ కాదు అని అతను ప్రజా జీవితాల్లోని సుఖసంతోషాల్లో తోడు ఉండే ప్రజా నాయకుడు అని ఎల్లప్పుడూ మహిళలకు ప్రప్రథమ స్థానం ఇస్తూ గౌరవప్రదమైన సముచిత స్థానం కల్పించే నాయకుడు అని గుర్తు చేశారు, ఆ ఒక్క కారణంతోనే జనసైనికులు ఓపికతో ఉన్నారని గుర్తుచేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వొడ్నాల రామారావు జనసైనికులు సాయికృష్ణ,విజయ్, శశి, కరుణాకర్, ప్రశాంత్, అరవింద్, అనిల్, సంపత్, జగదీశ్, సురేష్, ప్రదీప్,అభినవ్ పాల్గొన్నారు.

# నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు పూలే చేసిన సేవలు మరువలేనివి: కరణం గోపి



వార్త మిర్రర్, మల్కాజ్ గిరి:నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు మహాత్మా జ్యోతి రావు పూలే చేసిన సేవలు మరువలేనివని తెలుగుదేశం పార్టీ మల్కాజ్గిరి నియోజకవర్గ కోఆర్డినేటర్ కరణం గోపి పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భముగా శుక్రవారం లాలాపేటలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ అణగారిన కులాల అభివృద్ధికి నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు నేటి తరం యువత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వగ్గు చంద్రశేఖర్, మహిళా నాయకురాలు నరసమ్మ, భాస్కర చరీ, శ్రీనివాస్ నాయుడు, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, సత్తయ్య యాదవ్, కోటి, హేమంత పాల్గొన్నారు.



# కార్పొరేటర్ గా పోటీ చేయనని మాట తప్పి అబద్ధాల పునాదుల మీద కార్పొరేటర్ గెలిచిన ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావుని విమర్శించే స్థాయి లేదు

### బిఆర్ఎస్ జిల్లా యువజన విభాగం మాజీ అధ్యక్షులు మాధవరం నరసింహారావు

ఎల్బీనగర్,11 ఏప్రిల్:కార్పొరేటర్ ఆకుల రమేష్ గౌడ్ చనిపోతే వారి దశదిన కర్మకి వెళ్లి ఏకగ్రీవంగా వారి కుటుంబ సభ్యులకు ఇవ్వాలనుకుంటే నేను సపోర్ట్ చేస్తానని చెప్పి నమ్మబలికి తీరా బిఆర్ఎస్ పార్టీ పోటీ పెట్టక పోవడంతో ఇచ్చిన మాట తప్పి నామినేషన్ వేసి కార్పొరేటర్ గా గెలిచిన నువ్వు మూడు సార్లు మంత్రిగా పని చేసిన హరీష్ రావు ని విమర్శించే స్థాయి కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కి లేదని రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ యువజన విభాగం మాజీ అధ్యక్షుడు మాధవరం నరసింహారావు హెచ్చరించారు. ఈ సందర్భంగా వనస్థలిపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేటర్ రాజశేఖర్ రెడ్డి మరోసారి హరీష్ రావు లాంటి నాయకుడి పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. బిఆర్ఎస్ పోటీ చేయకుండా మాట తప్పి అబద్ధాల పునాదుల మీద కార్పొరేటర్ గా గెలిచిన నువ్వు దమ్ముంటే రాజీనామా చేసి బిఆర్ఎస్ అభ్యర్థిపై గెలవాలని కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కి నరసింహారావు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ యువజన విభాగం సీనియర్ నాయకులు నల్ల శ్రీనివాస్ రెడ్డి, మేకల శ్రీకాంత్, చేకూరి భాస్కర్, సాయి, రవి, సురేష్ పాల్గొన్నారు.



## హనుమాన్ శోభ యాత్రలో పాల్గొన్న దావా వసంత సురేష్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 11

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో శుక్రవారం రోజున హనుమాన్ శోభ యాత్రలో పాల్గొని హనుమాన్ స్వాములకు పండ్లు పంపిణి చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్. ఈకార్యక్రంలో పట్టణ అధ్యక్షుడు అనిల్, రాయికల్ మండల అధ్యక్షుడు మల్లేష్, పట్టణ మండల కో ఆర్డినేటర్ శ్రీధర్, జగిత్యాల పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, నాయకులు గంగారెడ్డి, హనుమాన్ దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## ఎండాకాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలి

### జగిత్యాల అదనపు కలెక్టర్ బి.ఎస్. లత

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 11 జగిత్యాల అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మరియు ప్రత్యేక అధికారి పురపాలక సంఘం, రాయికల్ పురపాలక సంఘ కార్యాలయమును శుక్రవారం రోజున సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే, రేషన్ కార్డుల సర్వే, ఎల్ ఆర్ ఎస్ ఫీజులు, 5% రెబేటు వసూళ్లు గురించి సమీక్ష నిర్వహించి, ఎండాకాలం నీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారితో మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్, తహసీల్దార్ ఖయ్యూమ్, ఎంపీడీఓ బి.చిరంజీవి, మున్సిపల్ మేనేజర్ బి.వెంకటి, ఏఈ సీవీ ప్రసాద్, టీపీఓ ప్రవీణ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను దిగ్విజయం చేద్దాం:

### వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్

ఎల్బీనగర్,11 ఏప్రిల్ :ఈనెల 27(ఆదివారం) రోజున బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం, రజతోత్సవ మహాసభల నేపథ్యంలో శుక్రవారం వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని ముఖ్య నేతలతో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి తో కలిసి సమావేశం నిర్వహించారు. వరంగల్ సభ నేపథ్యంలో పలువురు నేతలకు పలు సూచనలు, సలహాలు, మన నాయకులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో సభకు మన డివిజన్ నుంచి అత్యధిక సంఖ్యలో పాల్గొని అట్టి సభను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మధు గౌడ్, ఆనంద్ రాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి అజయ్ యాదవ్ , మల్లేష్ గౌడ్, చాపల శ్రీనివాస్ యాదవ్, జైపాల్ రెడ్డి, కిషోర్ కుమార్, విజయ్, ఇల్యాస్ భాయ్, వాజ్జిద్ అలీ, రవి, రాజేష్ డివిజన్ భారస మహిళా అధ్యక్షురాలు లత, పద్మక్క, వెన్నెల, లత తదితరులు పాల్గొన్నారు.



## రైతాంగం పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలి

### రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి....

పంటలకు కనీసం మద్దతు ధర చట్టం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నల్లగొండలోని రైతు సంఘం జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11న రైతు సంఘం ఏర్పడిందని చెప్పారు రైతులు వేశా కార్మికులు గ్రామీణ పేదలను సంఘటితం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసేందుకు సంఘం ఏర్పడినట్లు తెలిపారు. ఆనాటి నుంచి నేటి వరకు రైతు సమస్యల పరిష్కారం కోసం రాజులేని పోరాటాలు చేస్తుందన్నారు. రైతు విమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ యాసంగి సీజన్లో మిల్లర్లు అన్ని రకాల పంటలు కొనుగోలు చేసే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఢిల్లీలో 13 నెలల పాటు రైతులు ఉద్యమాలు చేశారని వాటి స్ఫూర్తితో భవిష్యత్తులో రైతులు మరింత బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి బండా శ్రీశైలం కుంభం కృష్ణారెడ్డి ఊట్కూరు మధుసూదన్ రెడ్డి నకరికంటి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూలెకు నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

మిర్యాలగూడ , ఏప్రిల్ 11:- (వార్త మిర్రర్) మహాత్మా జ్యోతి రావు పూలే198వ జయంతి సందర్భంగా శుక్రవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సి కేతావత్ శంకర్ నాయక్ కాంగ్రెస్ నాయకులతో కలసి పట్టణంలోని జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ సుప్రసిద్ధ భారతీయ సామాజిక కార్యకర్త, ఆలోచనాపరుడు, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త, రచయిత పూలే అంటరానితనం నిర్మూలన కోసం పనిచేశారన్నారు.మహిళలు, అణగారిన కులాల ప్రజలలో విద్యావ్యాప్తికి తన కృషిని కొనసాగించారన్నారు. పూలే తన భార్య సావిత్రిభాయి పూలేతో కలిసి 1848లో పూణెలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారన్నారు. పూలే అనుచరులు, అట్టడుగు కులాల ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించారన్నారు. దేశంలో సాంఘిక సంస్కరణ ఉద్యమంలో పూలే ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారన్నారు.పూలే కలలు కన్న సమాజం నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు కుల గణన నిర్వహించారన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పెంచి వారి అభ్యున్నతిని పెంచేందుకు కృషి చేశారన్నారు.జ్యోతిరావు పూలే వారి సతీమణి సావిత్రి బాయ్ పూలే మహిళా అభ్యున్నతి కోసం వారికి విద్యను అందించారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి పెద్ద పీట వేస్తుందని అన్నారు.పూలే ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులుకావాలన్నారు.కార్యక్రమంలోకాంగ్రెస్‌నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## ఊర్కొండ మండలంలో పర్యటించిన ఎంపీ డీకే అరుణ



కల్వకుర్తి ఊర్కొండ ఏప్రిల్ వార్త మిర్రర్ ప్రతినిధి:- మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఊర్కొండ మండలంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాల పనులకు ఎంపీ శ్రీకారం చుట్టారు.ముచ్చర్లపల్లి,రాంరెడ్డి పల్లి గ్రామాలలో వివిధ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ముచ్చర్లపల్లి గ్రామంలోకి రాకతో గ్రామ ప్రజలు,నాయకులు డప్పు, డీజే చూపులతో,ఘనంగా స్వాగతించారు. గ్రామంలోని వెటర్నరీ ఆసుపత్రి నిర్మాణం గురించి వినతి పత్రం స్థానిక నాయకులు అందించగా సానుకూలంగా స్పందించారు. అనంతరం దేవాలయం ముందు స్వచ్ఛ భారత్, లో బాగంగా జమ్మి చెట్టు మొక్కను నాటి రాంరెడ్డి పల్లి సభకు హాజరయ్యారు.



ఊర్కొండ మండలంలో హనుమాన్ కమాన్ వద్ద రూ”2 లక్షల తో నిర్మించిన ఐమాక్స్ లైట్లను ప్రారంభించి ఊర్కొండ మండలంలోని బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి మహబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలో తన శక్తి మేరకు అభివృద్ధి పనులు చేపడతామని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు. మోదీ నాయకత్వంలో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుర్తి హనుమాన్ దేవాలయం ఉత్సవాలలో పాల్గొన్న ఉప్పల

కల్వకుర్తి ఏప్రిల్ 11 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, డిసిసి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం,డిసిసి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి , కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, ఆలయ చైర్మన్ చింతల వెంకటరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, భగత్ సింగ్, వెంకటేష్, సత్యం, కిష్టయ్య, రాజు ,ఉప సర్పంచ్లు ఖాజా, శ్రీను నాయక్, శ్రీధర్,రవి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా పండ్లు పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్( తిరుమల శంకర్) ఏప్రిల్ 11జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని వివిధ గ్రామాల నుంచి కొండగట్టు పాదయాత్రకు వెళ్తున్న అంజన్న స్వాములకు అల్లిపూర్ కి చెందిన అనుమల్ల విజయలక్ష్మి , హిమాన్స్ (మనుమడు) కలిసి అంజన్న స్వాములకు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. రోడ్డు వెంబడి జైశ్రీరామ్ నినాదాలతో మారు మోగుతున్నాయి. కార్యక్రమంలో అనుమల్ల రాజ్ కుమార్, మనేరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.





## కొండగట్టుకు వెళ్తున్న అంజన్న స్వాములకు పండ్లు, చల్లని నీరు పంపిణి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 11 జగిత్యాల జిల్లా లోని హనుమాన్ స్వాములు హనుమాన్ చిన్నజయంతిని పురస్కరించుకొని పాదయాత్రగా కొండగట్టుకు వెళ్తున్న స్వాములకు మారుపాక రమేష్, ఇటిక్యాల శంకర్, గద్దె క్రిష్ణ, ఎడమల ఆంజనేయులు, జోగినిపెల్లి రమణల అధ్వర్యంలో జగిత్యాల బస్ డిపో సమీపంలో పండ్లు, చల్లని త్రాగునీరు సమకూర్చడం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.. హనుమాన్ స్వాములు జగిత్యాల జిల్లా లోని వివిధ మండలాల నుండి శుక్రవారం రోజు కాలీనడకన కొండ గట్టుకు వెల్తున్న క్రమంలో వారికి పండ్లు, చల్లటి నీరు అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్బంగా అంజన్న స్వాములు వీరిని అభినందించారు.



## డైమండ్ చెస్ సమ్మర్ క్యాంప్ ను ప్రారంభించిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

### ఇంటర్నేషనల్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ నేతృత్వంలో చెస్ అకాడమీ

మిర్యాలగూడ ఏప్రిల్ 11:-( వార్త మిర్రర్) చదరంగం క్రీడతో పాల్గొనడంతో మేధస్సు పెరుగుతుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలో ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ నేతృత్వంలో నడుస్తున్న డైమండ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో చెస్ సమ్మర్ క్యాంపును సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం మెదడుకు మేతన్నారు. వేసవి సెలవులలో చిన్నారులు, విద్యార్థులకు చెస్ క్రీడలు ఎంతోగానో మానసిక, శారీరక వికాసానికి దోహద పడుతుందన్నారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ మాట్లాడుతూ డైమండ్ చెస్ అకాడమీ ద్వారా గ్రామీణ చెస్ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. తన వద్ద శిక్షణ పొందిన చాలామంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచి పతకాలు మెమొంటోలు అవార్డులు పొందారన్నారు. సమ్మర్ క్యాంప్, ఆన్ లైన్ ద్వారా చెస్ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి ఉన్న ఉత్సాహవంతులైన చెస్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దివ్యశ్రీ కోరారు. కార్యక్రమంలో దామరచర్ల తహసిల్దార్ జవహర్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ సెక్రటరీ, డైమండ్ నేత్రనిధి వ్యవస్థాపకులు లయన్ మాశెట్టి శ్రీనివాస్ డైమండ్, మాశెట్టి గీత జర్నలిస్టులు పాల్గొన్నారు.




## శ్రీ చైతన్య నల్లగండ్ల విద్యార్థులు 2024 2025 అకాడమిక్ సంవత్సరంలో మరో విజయ సొంతం

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శ్రీ చైతన్య నల్లగండ్ల బ్రాంచ్ విద్యార్థులు ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షల్లో విజేతలుగా నిలిచారు. నల్లగండ్ల బ్రాంచ్లో ఐఎన్టీఎస్ ఓ పరీక్ష విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు..ఈ పరీక్షల్లో విజేతలుగా గ్రాండ్ ప్రైజ్ విజేతగా శ్రియసలోని లాప్టాప్ బహుమతి అందుకోగా, ప్రథమ స్థానంలో శ్రావ్య శివాని ట్యాబ్ ని బహుమతిగా గెలుచుకున్నది. వరుసగా రెండవ స్థానంలో తన్వి, అక్షత్ నాయుడు, మూడవ స్థానంలో అఖిలేష్, వెంకట కార్తికేయ నాలుగవ స్థానంలో మాల శ్రీ సాహు, ఫిరోజా, కుమార్ చైతన్య ఐదవ స్థానంలో చిన్మయి మోడీ బంగారు పథకాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ ఆర్ ఐ అనిత మేడం ,జోనల్ కోఆర్డినేటర్ అన్నపూర్ణ, నల్లగండ్ల బ్రాంచ్ ప్రిన్సిపల్ వాణి, ప్రైమరీ ఇన్చార్జ్ అమలా, డీన్ నాగరాజు టెన్త్ ఇంచార్జ్ రంగా అండ్ లక్ష్మీ లు పిల్లలకు బహుమతులు అందజేశారు . మరియు ప్రపంచ వరల్డ్ రికార్డులో విజయం సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానోత్సవం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అనిత మాట్లాడుతూ పిల్లలు ఇలాగే అన్ని రంగాలలో విజయం సాధించాలని కోరుకున్నారు.నల్లగొండ ప్రిన్సిపాల్ వాణి మాట్లాడుతూ అన్ని విధాల సహకరించిన శ్రీ చైతన్య మేనేజ్మెంట్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపుతూ ఇలాగే పిల్లలు అన్ని రంగాలలో విజయం సాధించాలని కోరుకున్నారు.



## బిసి, కుల, ఉద్యోగ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

మిర్యాలగూడ, ఏప్రిల్ 11:-( వార్త మిర్రర్ ) మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవనంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ఉద్యోగులు, పత్రికా విలేకరులు, న్యాయవాదులకు ఘనంగా సన్మానం సన్మాన కార్యక్రమం జరిగింది. ప్రథమంగా జ్యోతిరావు పూలే కు పూలమాలలు వేసి అనంతరం మిర్యాలగూడకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన వచ్చిన సబ్ రిజిస్టర్ బలరాం ,మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన నేతి సత్యనారాయణ , ఉత్తమ తెలుగు జర్నలిస్టు అవార్డుకు ఎంపికైన గుండెపూరి వెంకటేశ్వర్లు వారు ముగ్గురికి బిసి జేఏసీ ఆధ్వర్యంలో కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు సామాజిక సంఘాల ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బీసీ రాష్ట్ర నాయకులు కోల సైదులు, బీసీ రాష్ట్ర నాయకులు తమ్మడ బోయిన అర్జున్, బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, యాదవ సంఘం అధ్యక్షులు చేగొండి మురళి యాదవ్, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్ డాక్టర్ రాజు, తిరుమలగిరి అశోక్, కొండయ్య నాయుడు పి సత్యనారాయణ, కడప వెంకటేశ్వర్లు డాక్టర్ పండిట్ శ్రీనివాస్ కొండారం శ్రీనివాస్ దుగ్గి శ్రీనివాస్ పోగుల సైదులు అంజి బాబు సుదర్శన్ బాల శ్రీనివాస్ నాయుడు శీలం వీరస్వామి ఎర్రయ్య మధుసూదన్ మట్టయ్య భాస్కర్ అడ్వకేట్ నాయిని భాస్కర్ పృథ్వీరాజ్ బత్తుల కృష్ణ ఈశ్వర చారి బ్రహ్మ ముని పి శ్రీనివాస్ నక్క శ్రీనివాస్ పండిట్ శ్రీనివాస్ గంధం సైదులు నారాయణ అప్పారావు, బడుగు బలహీన వర్గాల నాయకులు పాల్గొన్నారు.



## మాల విరమణ కొరకు వచ్చే ఆంజనేయ భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ శ్రీ బి. సత్య ప్రసాద్.

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఏప్రిల్ 11

జగిత్యాల జిల్లా కొండగట్టులో మూడు రోజులుగా జరుగుతున్న శ్రీ ఆంజనేయ స్వామి వారి చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను జగిత్యాల జిల్లా కలెక్టర్ శ్రీ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు.అనంతరం ఆలయ అధికారులతో ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. మాల విరమణ కోసం అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లను, భక్తులు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని చెప్పారు. స్నానమాచారించే కోనేరుని పరిశీలించారు. ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా, అలాగే మంచినీరు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, డీఎస్ పి రఘు చందర్, కొండగట్టు ఆలయ అధికారులు , జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్ , వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ టీచర్లను రెగ్యులరైజ్ చేయాలని ఓయూలో భారీ ర్యాలీ నిర్వహించిన ఉపాధ్యాయులు





సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 11 ....తెలంగాణ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీ లలో పనిచేస్తున్న కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజేషన్ చేయాలనీ కోరుతూ రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ పిలుపు మేరకు ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ఆర్ట్స్ కాలేజీ నుండి ఉస్మానియా యూనివర్సిటీ వరకు ర్యాలీ నిర్వహించి ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్టార్ కు యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ అందరు యూనివర్సిటీ పదవులకు రాజీనామా పత్రాలను సమర్పించి తమ నిరసనలు వ్యక్తపరిచారు. ప్రభుత్వానికి యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులర్ చేయమని ప్రభుత్వానికి యూనివర్సిటీ వీసీ ఉత్తరం రాయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ ని రెగ్యులరైజ్ చేయకపోతే నిరవధిక సమ్మె ద్వారా యూనివర్సిటీ లలో ఉద్యమాలను ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లోడాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ పరుశరామ్, డాక్టర్ ధర్మతేజ,డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ తాళపల్లి వెంకటేష్, డాక్టర్ ఓ. కృష్ణయ్య, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ టి.తిరుపతి,డాక్టర్ వినీత పండే, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ శేఖర్ రెడ్డి, డాక్టర్ రజిని, డాక్టర్ అరుణ్, డాక్టర్ కిరణ్.డాక్టర్ రామలింగం, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198 జయంతి వేడుకలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మహాత్మ జ్యోతిరావు పూలే 198 జయంతి పురస్కరించుకొని మియాపూర్ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుండె గణేష్ మరియు సురేష్ ముదిరాజ్ ఆధ్వర్యం లో ఆర్ బీ ఆర్ కాంప్లెక్స్ దగ్గర జయంతి కార్యక్రమాలు జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ కలివేముల మనోహర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ మరియు విజేందర్ సింగ్ శివరాజ్ కే ప్రసాద్ మన్యం జాగీరావు రాము ముఖేష్ రవికాంత్ అప్పారావు చందు నరేష్ హరి మొదలగున వారు పాల్గొన్నారు.

# చెస్ ఫాస్టెస్ట్ చెక్ మ్యాట్ లో వరల్డ్ రికార్డ్ సాధించడం అభినందనీయం

### నోబుల్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్

### కార్తికేయకు అందజేసిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ , ఏప్రిల్ 11:- (వార్త మిర్రర్) చెస్ ఫాస్టెస్ట్ చెక్ మ్యాట్ నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ చదరంగంలో చిన్నవయసులో గుండా కార్తికేయ సాధించడం అభినందనీయమని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని డైమండ్ చెస్ అకాడమీ కార్యాలయంలో మాస్టర్ కార్తికేయకు నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ ను సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అందజేశారు. ఆంధ్ర ప్రదేశ్ సిఎం నారా చంద్రబాబు నాయుడు మనవడు నారా దేవాన్ష్ రికార్డు11:59 నిమిషాలను బ్రేక్ చేస్తూ కేవలం 9 నిమిషాల 41 సెకండ్లలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ చెందిన కార్తికేయ సరికొత్త ప్రపంచ రికార్డు చెస్ లో నెలకొల్పడం రాష్ట్రానికి గర్వకారమన్నారు. ఈ సందర్భంగా డైమండ్ చెస్ అకాడమీ కోచ్ అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ, కార్తికేయ, తల్లిదండ్రులు మహా టీవీ రిపోర్టర్ మహేష్ చంద్రకళకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో దామరచర్ల తహసిల్దార్ జవహర్, డైమండ్ నేత్ర నిధి వ్యవస్థాపకులు లయన్ డైమండ్ మాశెట్టి



శ్రీనివాస్,మాశెట్టి గీతాడైమండ్, సీనియర్ జర్నలిస్టులు ఖాజ హామీదుద్దీన్, ఎండి.అస్లాం, ప్రభ జి.వెంకన్న, కలిమెల నాగయ్య, నాజీమ్, రాంప్రసాద్, మంద సైదులు, నరేందర్రెడ్డి, అశోక్, రమేష్, వెంకట్, మహేష్, జయరాజ్, మనోజ్, నాగేందర్, నక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జాతీయ కబడ్డీ జట్టు శిక్షణకు ఎంపికైన నల్లమల్ల ముద్దుబిడ్డ నందిని

### - అభినందించిన ఎంపీ డీకే అరుణ

### - ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ ఏప్రిల్ వార్త మిర్రర్ ప్రతినిధి:- భారత సబ్ జూనియర్ యూత్ ఏషియన్ కబడ్డీ జట్టు ప్రాబబుల్స్ కి తెలంగాణ రాష్ట్రం నల్లమల ప్రాంతం నుంచి ఎంపికైన పదర మండల కేంద్రానికి చెందిన క్రీడాకారిణి బండి నందినినీ మహబూబ్ నగర్ ఎంపీ డికె అరుణ సన్మానించారు. భారత జట్టుకు ఎంపికకావడం అభినందనీయమని ఆమె అన్నారు.పట్టుదల, క్రమ శిక్షణ, సాధన ఉంటే ఏ రంగాల్లోనైనా రాణించవచ్చని నందిని నిరూపించారని పేర్కొన్నారు.విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.జాతీయ జట్టుకు ఎంపికైన నందినికి తన పూర్తి సహాయ సహకారలుంటాయని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా క్రీడాకారిణి తల్లిదండ్రులను సైతం ఎంపీ సన్మానించారు. నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ... నాగర్ కర్నూలు జిల్లాలోని మారుమూల గ్రామంలో జన్మించిన నందిని కబడ్డీ జట్టులో జాతీయస్థాయిలో ఎంపిక కావడం హర్షించదగిన విషయమని, అన్నారు. మరి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో నాగర్ కర్నూలు జిల్లా నుంచి మొట్ట మొదటి సారిగా భారత కబడ్డీ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు మనందరికీ ఎంతో గర్వకారణమని అన్నారు.ఈ



క్రీడాకారిని ఊర్కొండ మండలంలో ఎంపీ డీకే అరుణ చేతుల మీదగా సన్మానించడం సంతోషించదగిన విషయమని అన్నారు. తమకు కావలసిన సంపూర్ణ అవకాశాలను మేము కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఒలంపిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కురుమూర్తి గౌడ్,జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను వసూళ్లలో జిహెచ్ఎంసిలో చందానగర్ సర్కిల్ నాలుగవ స్థానం

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో 2024-25 ఆస్థి పన్ను వసూలు రికార్డు స్థాయిలో వసూలైన సందర్భంగా జిహెచ్ఎంసి రెవెన్యూ విభాగానికి (30 సర్కిళ్లకు) సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా చందానగర్ సర్కిల్-21 నాలుగవ స్థానం వచ్చినందున చందానగర్ సర్కిల్ రెవెన్యూ విభాగన్ని సన్మానించారు.ఈ సందర్భంగా చందానగర్ సర్కిల్ ఉప కమీషనర్ పి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 109.54 కోట్ల ఆస్తి పన్ను వసూలైనట్లు తెలిపారు. అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, టాక్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు మొత్తం బృందం సమిష్టి కృషి వల్ల ఈ ఘనత సాధించగలిగామని తెలిపారు. చందానగర్ రెవిన్యూ విభాగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్కిల్ రెవెన్యూ విభాగం ఏఎంసీలు, టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.ఎర్లీ బర్డ్ స్కీం ద్వారా ఆస్తి పన్ను ఏప్రిల్ 30వ తేదీ లోగా చెల్లిస్తే 5 శాతం రాయితీ పొందే అవకాశం ఉందని, ఏప్రిల్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఎర్లీ బర్డ్ స్కీం అందుబాటులో ఉందని తెలిపారు. కేవలం 2025-26 ఆర్థిక సంవత్సర ఆస్తి పన్నుకు మాత్రమే ఎర్లీ బర్డ్ స్కీం వర్తింస్తుందని, గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలపై ఎర్లీ బర్డ్ స్కీం వర్తించదని ఉప కమీషనర్ పేర్కొన్నారు. శనివారం, ఆదివారం, సోమవారం మరియు ఏప్రిల్ నెలలోని అన్ని సెలవు రోజులలో బిల్ కలెక్టర్లు అందుబాటులో ఉంటారని, సర్కిల్ ఆఫీస్ సిటిజన్ సర్వీస్ సెంటర్ కూడా అందుబాటులో ఉంటుందని, ఫోన్ పే, గూగుల్




పే, క్రెడిట్ కార్డ్, మీ సేవా సెంటర్ల లొ ఆస్థి పన్ను చెల్లి%శీ%చుకోవచ్చని, ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా చందానగర్ సర్కిల్ ప్రజలకు ఉప కమిషనర్ మోహన్ రెడ్డి కోరారు.

# ఓయూ బిజినెస్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్లో ఘనంగా బ్లిడ్జ్ క్రిగ్ 2025

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 11..... వాణిజ్య నిర్వహణ రంగంలో భవిష్యత్తు నాయకత్వాన్ని అందించే ఉద్దేశంతో ఉస్మానియా విశ్వవిద్యాలయ బిజినెస్ మేనేజ్ మెంట్ విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. బ్లిట్జ్ క్రిగ్ 2025 పేరుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి హాజరై కీలకోపన్యాసం చేశారు. నూతన ఆవిష్కరణలు, డిజిటల్ పరివర్తన దిశగా భవిష్యత్తు మేనేజ్మెంట్ రంగంలో నాయకత్వాన్ని తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రారంభ సెషన్ లో వ్యాపార నాయకత్వం, ఆవిష్కరణలు, డిజిటల్ పరివర్తన, పరిశ్రమల స్థాపన ప్రాధాన్యతలను నొక్కి చెప్పారు. ఉద్యోగాలు చేయటం కాదని... పది మందికి ఉద్యోగాలు కల్పించే దిశగా యువత ముందడుకు వేయాలని ఓయూ ఉపకులపతి, సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం అన్నారు. కృత్రిమ మేధ సహా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని కార్పొరేట్ రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. విశిష్ట విద్యావేత్తలు, పరిశ్రమల అధినేతలు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బ్లిట్జ్‌క్రిగ్‌లో మొదటి రోజు వ్యాపార క్విజ్‌లు, ఐడియా పిచింగ్ పోటీలు, బ్రాండింగ్ యుద్ధాలు, నిర్వహణ అనుకరణలతో సహా పలు పోటీలు జరిగాయి. ప్రముఖ బిజినెస్ స్కూల్స్ నుంచి 700 కంటే ఎక్కువగా విద్యార్థులు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జహంగీర్ స్వాగతోపన్యాసం చేస్తూ... విద్యా సంస్థల్లో వ్యవస్థాపక మనస్తత్వాలను వివరించారు. బ్లిట్జ్ క్రిగ్



కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని... విద్యార్థుల భవిష్యత్తు ఆలోచనల పరంపర గా అభివర్ణించారు. కార్యక్రమానికి చెందిన సావనీర్ ను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్ మెంట్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్, డాక్టర్ వి. సమున్నత, సీనియర్ ప్రొఫెసర్ డి. శ్రీరాములు, ప్రొఫెసర్ స్మిత సంబ్రాని, సీనియర్ ప్రొఫెసర్ పి. వెంకటయ్య, డాక్టర్ జి. విద్యాసాగర్ రావు, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.








## కల్వకుర్తిలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి:

కల్వకుర్తి ఏప్రిల్ 11 వార్త మిర్రర్ ప్రతినిధి:- భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని కల్వకుర్తి పట్టణంలో ఘనంగా నిర్వహించిన బిసి సబ్ ప్లాన్ సాధన కమిటీ ఈ జయంతి వేడుకలలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ నాయకులు రాంభూపాల్ రెడ్డి గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ జిల్లా సురేందర్ గౌడ కార్యవర్గ సభ్యులు నరేడ్ల శేఖర్ రెడ్డి గారు, టౌన్ అధ్యక్షులు బాబీ దేవ్ గారు, రూరల్ మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ గారు యువ మోర్చ జిల్లా కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి గారు రాజశేఖర్ పాల్గొన్నారు



## జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 11 ...

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే మహిళల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని, విద్యకు పెద్దపీట వేసి నూతన మార్గాలను చూపించారని కొనియాడారు. వారి ఆలోచనలకే కొనసాగింపుగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో 1000 గురుకులాల్ని ప్రారంభించారని, అందులో 600 గురుకులాలు ప్రత్యేకంగా బాలికల కోసం ఏర్పాటు చేశారని వెల్లడించారు.దండేసి దండం పెట్టడం కాదు ఆశయాన్ని సాధించినప్పుడే ఆయనకు అదే ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్,, సిద్దాల బీరప్ప, అర్కల భూపాల్ రెడ్డి, శీను నాయక్, దీప్లాల్ చౌహాన్, అనిల్ యాదవ్, రమేష్, విజయ్, దయానంద్, మహిళా అధ్యక్షురాలు సునీత, సుర్విలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గ్రూప్ వన్ మెయిన్స్ ఫలితాల్లో అవకతవకలు: నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతీలాల్ నాయక్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 11 : రాష్ట్రంలో ఇటీవల విడుదల చేసిన గ్రూప్ వన్ మెయిన్స్ ఫలితాల్లో పూర్తి అవకతవకలు జరిగాయని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతీలాల్ నాయక్ ఆరోపించారు. తక్షణమే దాని రద్దు చేసి తిరిగి నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్ వన్ లో జరిగిన అవకతవకలకు వ్యతిరేకంగా ఉస్మానియా యూనివర్సిటీలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ గతంలో పరీక్షా సమయంలో బయోమెట్రిక్ హాజరు తీసుకోలేదని, పేపర్ లీక్ అయిందని నోటిఫికేషన్లో రద్దు చేసిన టీజీపీఎస్సీ ఇప్పుడు ఆధారాలతో సహా అక్రమాలను బహిర్గతం చేస్తున్న నోటిఫికేషన్ ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. గ్రూప్ వన్ ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు వేర్వేరుగా హాల్ టికెట్లు ఎందుకు జారీ చేశారని అన్నారు. 1:1 ప్రకారంగా విడుదల చేసిన తుది జాబితాలోని అందరి మెయిన్స్, ప్రిలిమ్స్ హాల్ టికెట్ నెంబర్లు విడుదల చేయాలని కోరారు. ప్రిలిమ్స్ లో హాల్ టికెట్ నెంబర్లు ఒక క్రమంలో ఉన్నప్పుడు మెయిన్స్ పరీక్షకు ఆ క్రమాన్ని ఎందుకు పాటించలేదని ప్రశ్నించారు. యూపీఎస్సీలో ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ అన్నింటికీ ఒకే



హాల్ టికెట్ ఉంటుందని గుర్తు చేశారు. ఈ సందేహాలను నివృత్తి చేయకుండా ఉద్యోగ భర్తీ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా వెయ్యి మందితో ఢిల్లీలో ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

## సన్నబియ్యం లబ్ధిదారులు పులిజాల మానస-శ్రీనివాస్ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో సహపంక్తి భోజనం



దేవరకొండ ఏప్రిల్ 11 వార్త మిర్రర్ : దేవరకొండ మండలంలోని మైనంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి,సన్నబియ్యం లబ్ధిదారులు పులిజాల మానస శ్రీనివాస్ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం అందించిన సన్న బియ్యంతో వడ్డించిన అన్నంను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన దేవరకొండ ఎమ్మెల్యేనేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ఒక గ్రామంలో నూరు శాతం అందిస్తూ లాంచనంగా పథకాలను ప్రారంభించాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, ఎంపిడిఓ డానియల్,తహసీల్దార్ సంతోష్ కిరణ్, హౌసింగ్ డీఈనాగేశ్వర్, ఏఈ ఈశ్వర్, పి ఆర్ డి ఈ లింగ రెడ్డి, ఏఈ శంకర్, డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీలు గోవింద్ యాదవ్, బిక్కు నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, పంచాయితీ కార్యదర్శి అంబేద్కర్,గ్రామ మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 11 ... మహేశ్వరం మండలంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మహేశ్వరం చౌరస్తాలోని జ్యోతిరావు పూలే ఫోటోకి పూల మాల వేసి జయంతి నివాళులర్పించిన లిమహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభావాత్ కృష్ణ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఈ సందర్భంగా లిదేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారన్నారు, ఆ మహనీయుని మనం స్మరించుకోవాలని అన్నారు,వివక్ష, కట్టుబాట్లను బద్దలు కొట్టి వెనకబడిన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలంటే విద్యనే ఏకైక మార్గమని తెలియజేస్తూ అనేక అవమానాలను ఈసలింపులను ఎదుర్కొని వెనుకబడిన వర్గాలలో వెలుగులు నింపిన గొప్ప నాయకులు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. పూలే ఆలోచనలను కొనసాగిస్తూ ముందుకు తీసుకెళ్లడమే అసలైన జయంతి నివాళులు అని అన్నారు . ఈ కార్యక్రమంలో మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లాజర్, కాంగ్రెస్ పార్టీ మండలం సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్, ఆవుల యాదయ్య, వత్తుల రఘుపతి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ, సుభాష్,కమలమ్మ, జంగన్న, ఆలయ కమిటీ చైర్మన్ ఆల్లె కుమార్,నేనావత్ రాజు నాయక్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్ర




మోహన్, మహేశ్వరం నియోజవర్గం ఐ ఎన్ టి యు అధ్యక్షులు నడికూడ శివ, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గొల్లారి, మహేశ్వరం మండల్ డైరెక్టర్ అల్లే బిక్షపతి,రవి నాయక్ వత్తుల నారాయణ, ఆకాష్, రాకేష్, అమీర్పేట్ గ్రామ శాఖ అధ్యక్షులు. హైతాబాద్ రాజేందర్, మొహబ్బత్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు శివ, రాకేష్, అమీర్పేట్ గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ హిమగిరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

చింతపల్లి ఏప్రిల్ 11 వార్త మిర్రర్ :::చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో శ్రీ హిమగిరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ బి.యన్.రెడ్డి హైదరాబాద్ వారు గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో భాగంగా పేద ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వాహకులు మాట్లాడుతూ పేదరికం కారణంగా ఎవరు వైద్యానికి దూరం కాకూడదని సంకల్పంతో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపుగా 300 మందికి పరీక్షలు నిర్వహించామని వారికి అవసరమైన ఆరోగ్యపరమైన మందులు అందజేశామని వారు తెలిపారు. వారితోపాటు శ్రీ హిమగిరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్లు కందడి శ్రీకాంత్ రెడ్డి పులిజాల రాంబాబు పావని డాక్టర్లు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళులర్పించిన నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 11.... మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి లాలాపేట్ లోని పూలే విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. లాలాపేట్, తార్నాక చౌరస్తాలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేష్ లాల్, ఎమ్మార్ వో ప్రవీణ్ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## బడంగ్పేట్ మున్సిపల్ అక్రమాలపై ఉప్పలమ్మ తల్లికి వినతిపత్రం
### బీజేపీ నేత రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వినూత్న పోరాటం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 11 ... బడంగ్పేట్ ము న్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ సమీపంలోని ఉప్పలమ్మ తల్లి దేవాలయంలో, మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అనేక అక్రమాలపై మరియు ప్రజల మౌలిక సదుపాయాల సమస్యలపై భారతీయ జనతా పార్టీ బడంగ్పేట్ శాఖ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తల్లి దేవికి వినతిపత్రం సమర్పించారు ప్రభుత్వ భూముల కబ్జాలు: రోడ్లు, నాలాలు, పార్కుల స్థలాలు అక్రమంగా ఆక్రమించబడి ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల వీటిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. శివ సాయి నగర్ డ్రైనేజ్ సమస్య: గత కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన డ్రైనేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎం.సి.ఆర్ కాలనీలో రోడ్డు కబ్జా: అక్కడ రోడ్డు స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి వ్యాపార గదులు నిర్మించబడిన ఘటనపై రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్, బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్, హైడ్రా జోన్ కమిషనర్, శాసనసభ సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కి అనేక ఫిర్యాదులు ఇచ్చినా స్పందన లేకపోవడం నిరాశ కలిగిస్తోంది. ప్రజల్లో ఉన్న నమ్మకం ప్రకారం, సాక్షాత్తు భగవంతుడే వచ్చి ఎం.సి.ఆర్ కాలనీలో అక్రమంగా నిర్మించిన ఆ రోడ్డు పైకప్పును గాలి రూపంలో తొలగించాడని భావిస్తున్నారు. ఇది అధికారాల వైఫల్యానికి దేవుడిచ్చిన హెచ్చరికగా ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఎమ్మెల్యే అనుచరులే ఈ కబ్జాలకు పాల్పడుతున్నారు. ప్రజల వెన్నునూనె తాగుతున్న ఈ వ్యవస్థపై ప్రజల నమ్మకమే మిగిలిపోయింది. అధికారులు మౌనంగా ఉంటే... తల్లిదేవి అనుగ్రహంతో ధర్మమే గెలవాల్సిందే.” బడంగ్పేట్ ప్రజలను అక్రమాల నుంచి రక్షించేందుకు, అధికారుల నిర్లక్ష్యానికి ముగింపు చెప్పేందుకు, తల్లిదేవి ఆశీర్వాదంతో ధర్మపథంలో పోరాటం కొనసాగుతుందని రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. నడి కూడా యాదగిరి, చెరుకుపల్లి వెంకట రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, రేసు నరసింహ రెడ్డి, కుంటి భాస్కర్, తీగల సురేందర్ రెడ్డి, అగ్రిసెట్టి సైదులు, బంగారు రాజకుమార్, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, జి మల్లేష్, ప్రవీణ్ గౌడ్, మహేందర్, బాపనయ్య తదితరులు ౧ ఎం.సి.ఆర్ కాలనీతో పాటు వివిధ కాలనీల ప్రజలు కూడా పాల్గొన్నారు.



## ఎల్బీనగర్‌లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..ఏప్రిల్ : 11 ... సామాజిక పరివార్తనా పితామహుడు, మహా తత్వవేత్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో ఎల్బీనగర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విట్టల్ రెడ్డి ముఖ్య అతిదులుగా పాల్గొని మహాత్మ పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. టంగుటూరి నాగరాజు పోచబోయిన జగదీష్ యాదవ్, యాదగిరి, జోగు రాములు, పూలే యువజన సంఘం శ్రీధర్ శనిగరపు స్వామి నరేష్ చారి, అనిల్ కుమార్, సోమేశ్ కుమార్, నిరంజన్, చంద్ర శేఖర్, బాలకృష్ణ తదితరులున్నారు.

## చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఉబ్బు వెంకటయ్య



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 11 : చౌటుప్పల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లను నియమించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ, నామీద ఉన్న విశ్వాసంతో నన్ను చైర్మన్ గా నియమించిన ఎమ్మెల్యే కోమటి రాజగోపాల్ రెడ్డి కి గౌరవం మరింత పెంచే విధంగా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, రైతులకు ప్రజలకు మరింత సేవ చేసి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రుణం తీర్చుకుంటానని తెలిపారు. 13-4- 2025 రోజున ఉదయం 11 గంటలకు జరుగు ప్రమాణ స్వీకారం ఉత్సవానికి కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.




## గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించిన ఐసిడిఎస్ అధికారులు

మిర్యాలగూడ ఏప్రిల్ 11:-(వార్తమిర్రర్) : ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని, ఆలగడప సెక్టార్ పరిధి రుద్రారం అంగన్వాడీ కేంద్రం పరిధిలో పోషణ పక్షం కార్యక్రమాన్ని శుక్రవారం షెడ్యూల్ ప్రకారం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రాజెక్టు ఆఫీసర్ మమత మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు లబ్ధిదారులకు వివిధ రకాల పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా పరిసర ప్రాంతాలలో చౌకగా లభించే చిరుధాన్యాలను ఉపయోగించి ఆరోగ్యకర ఆహార పదార్ధాలను తీసుకోవాలని, ఆహార భద్రత పాటించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తల్లులను కోరారు. అదేవిధంగా పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరిస్తూ గర్భిణీలు, బాలింతలు తగు ఆహార నియమాలు పాటిస్తూ, సమతుల ఆహారాన్ని తీసుకుంటూ, రోజువారీ జీవితంలో చిరుధాన్యాలను ఒక భాగంగా చేసుకోవాలని వివరించారు. అదేవిధంగా సెక్టార్ సూపర్వైజర్ రాధిక మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యలక్ష్మి ఒక్కపూట సంపూర్ణ భోజనం లబ్ధిదారులు అంగన్వాడీ కేంద్రంలో తిని వెళ్లాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఎస్.రాధిక గ్రామపంచాయతీ కార్యదర్శి సైదులు, బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత ఎఎన్ఎం ప్రమీల ఆశా కార్యకర్త హైమావతి అంగన్వాడీ టీచర్స్ పద్మావతి, అనూష, నాగమ్మ, పూలమ్మ,, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, లబ్ధిదారులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో మెట్టుగూడ డివిజన్లో ఘనంగా పూలే జయంతి ఉత్సవాలు

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఏప్రిల్11...మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మెట్టుగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఆదర్శ్ కుమార్ ఆధ్వర్యంలో దూద్ బావీ బస్తీలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా దిశా కమిటీ సభ్యురాలు శారదా మల్లేష్, కేఎం ప్రభుత్వ, నరేష్ మారిగ, దేవుడు కుమార్, యుద్ధ వీరు, దూద్ బాయ్ బూత్ అధ్యక్షులు మహేష్,, రాష్ట్ర ఒబిసి కార్యవర్గ సభ్యురాలు సరోజ, ఇతర బిజెపి నాయకులు, మ ళా నాయకులు, పాల్గొని పూలేకు ఘనంగా నివాళులర్పించారు.



## ఉచిత మెగా వైద్య శిబిరం కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా గ్రంధాలయ చైర్మన్
### సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

అచ్చంపేట ఏప్రిల్ 11 వార్త మిర్రర్ : నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలో ఈ నెల 20న నిర్వహించనున్న ఉచిత మెగా వైద్య శిబిరం కరపత్రాలను శుక్రవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ సమాచార హక్కు చట్టం రక్షణ సమితి సభ్యులు తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాల మండల పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. లింగాల మండల కేంద్రంలో ఈనెల 20వ తేదీన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని మండల కేంద్ర ప్రజలు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు . ఈ ఉచిత మెగా వైద్య శిబిరం జడ్చర్ల డాక్టర్ల వైద్య బృందం వారు అనుభవం కలిగిన డాక్టర్ల సలహా సూచనలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని వారు అన్నారు. ఉచిత వైద్య శిబిరం ఈనెల 20వ తేదీ ఆదివారం నాడు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఉంటుందని ఆయన తెలిపారు. వారితోపాటు సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్, ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి, కోశాధికారి జి. ఆనంద్ లు పాల్గొన్నారు.